




పారిశుధ్య నిర్వహణ పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు: వర్షా కాలపు ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని డివిజన్లలోని కాలువల్లో పూడికతీతపనులను క్రమంతప్పకుండా చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 22వ డివిజన్ బి.వి నగర్ ప్రధాన రోడ్డు, కె.ఎన్.ఆర్ హై స్కూల్ రోడ్, జనశక్తి నగర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగర వ్యాప్తంగా ఉన్న అన్ని డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమంతప్పకుండా నిర్వహించాలన్నారు. సిల్టు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షించాలని అధికారులు, సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.కార్పొరేషన్ విజయ భాస్కర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు ఉన్నారు.




వైసిపిలో కొత్త ముఖాలు..!

ఆరుచోట్ల పాత కాపులు -నలుగురు కొత్తవారికి అవకాశాలు

వైసిపిలో కొత్తముఖాలకు అవకాశం కల్పించడానికి అధిష్టానం సర్వం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉండడంతో గెలిచే నేతల కోసం కసరత్తులు చేస్తున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఆరుగురు పాత అభ్యర్థులే రంగంలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉదయగిరి, వెంకటగిరి, గూడూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థుల పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులోనూ అటు, ఇటు మార్చే అవకాశాలు లేకపోలేదని ఆపార్టీ నేతలంటున్నారు. గెలిచే అభ్యర్థులకే సిఎం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. టిడిపి కూడా వైసిపి అభ్యర్థులను గమనిస్తుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపికి 2024 ఎన్నికల్లో కీలకంగా మారాయి. ఉమ్మడి నెల్లూరు జిల్లా ఆపార్టీకి జీవనాడి. గత ఎన్నికల్లో వంద శాతం ఫలితాలు సాధించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని సర్వేల నివేదికలు తెలియజేస్తున్నాయి. ముఖ్యమంత్రి సంక్షేమ కార్యక్రమాలతోపాటు, స్థానికంగా పోటీచేసే అభ్యర్థులు బలంగా ఉండాలనే వైసిపి వ్యూహ రచన చేస్తుంది. ఇటీవల ఉదయగిరి, వెంకటగిరి, నెల్లూరు రూరల్ ముగ్గురు ఎంఎల్ఎలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. ఇక్కడ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపడం తోపాటు, ఎంఎల్ఎలపై వ్యతిరేక ఉన్న చోట్ల అభ్యర్థులను మార్చుతారనే ప్రచారం సాగుతోంది. ఇటీవల ఉదయగిరి ఇన్‌ఛార్జ్‌గా మేకపాటి రాజారెడ్డిని నియమించిన విషయం తెలిసిందే. అభ్యర్థి కూడా ఆయనే. స్థానికంగా వైసిపి నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీనేతలను కలుపుకుపోవడం లేదంటూ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. రాజారెడ్డి నియోజకవర్గంలో కలియ తిరుగుతున్నారు. ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి టిడిపి విజయం సాధిస్తుందని, ఎవరు అభ్యర్థి అయినప్పటికీ కలిసి పనిచేస్తామని చెబుతున్నారు. ఇక్కడ అన్నదమ్ముల మధ్య వైరం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి పార్టీని వీడిన తరువాత ఇన్‌ఛార్జ్‌గా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని ప్రకటించారు. స్థానికంగా ఆయ నకు అంత బలం లేకపోవడంతో అధిష్టానం కొత్త అభ్యర్థి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయగిరి టికెట్ ఆశించి భంగపడ్డ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఇటీవల పార్టీలో చేరిన మాజీ జెడ్పి ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిద్దరిలో ఒకరికి అవకాశం ఉంటుందని ఆపార్టీ నేతలంటున్నారు. అధిష్టానం ఆదిశగా చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి స్థానికంగా మంచిపేరు లేకపోవడం, ప్రజలలో సత్సంబంధాలు ఉండవని ఇప్పటికే నివేదికలు అధిష్టానానికి అందినట్లు తెలుస్తోంది. గూడూరు ఎంఎల్ఎ వర ప్రసాద్ పై తొలి నుంచి తీవ్రమైన వ్యతిరేక ఉంది. స్థానిక వైసిపి నాయకులు ఆయన పనిపట్ల అధిష్టానికి అనేక సార్లు ఫిర్యాదు చేశారు. ఓ దశలో ఆయన వల్ల పార్టీ దెబ్బతింటుందని చెప్పారు. ప్రస్తుతం గూడూరు నుంచి కొత్త అభ్యర్థిని రంగంలోకి దింపేలా చర్యలు తీసు కుంటున్నారు. నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్‌గా ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు. ఆయన పని తీరుపట్ల అటు పార్టీ అధిష్టానంలోనూ, ఇటు జిల్లా వైసిపిలోనూ అనుమానాలున్నాయి. గతంలో రాత్రికి రాత్రే పార్టీ మారిన చరిత్ర ఉండడంతో మళ్లీ టిడిపిలోకి వెళతారనే ప్రచారం సాగుతోంది. దీనిని ఖండిస్తున్నా చివరి నిమిషంలో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. 2024 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నలుగురు కొత్త ఎంఎల్ఎ అభ్యర్థులు ఉంటారనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఏం జరుగుతుందో చూడాలి.



మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ

కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలోని నగర పాలక, మునిసిపల్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తూ ఉంటామని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోతే కార్మికులు నిరవధిక సమ్మెకు సైతం వెనకాడబోరని ఆయన తెలిపారు. గురువారం నగర పాలక సంస్థ, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరపాలక సంస్థ కార్యాలయాన్ని మున్సిపల్ కార్మికులు ముట్టడించారు. మంచి నీటి సరఫరా చేసే కార్మికులు మినహా మిగతా అన్ని విభాగాల కార్మికులు విధులు బహిష్కరించి ఆందళనలో పాల్గొన్నారు. తొలుత బారాషాహీద్ దర్గా నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకూ కార్మికులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ధర్నానుద్దేశించి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వాలు ఏవీ మనుగడ సాగించలేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికులకు చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు కార్మికుల వేతనాల్లో పట్టుకున్న పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను సక్రమంగా వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణ సమయంలో చనిపోయిన కార్మిక కుటుం బానికి ఎక్స్‌గ్రేషియా అందజేయాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగఅవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.



కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన కార్మికులు

మధ్యాహ్నం వరకూ ఆందోళన

మున్సిపల్ కార్మికులు పోలీసుల మధ్య తోపులాట జరగడంతో ఒకింత ఉద్రిక్తత నెలకొంది. కార్మికులందరూ ఒక్కసారిగా కారొపరేషన్ కార్యాలయం ప్రధాన గేటు తోసుకొని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోనికి చొచ్చుకొని వెళ్లారు. కార్పొరేషన్ కార్యాలయంవైపు కార్మికులు పరుగులు తీసి రెండు ద్వారాలని మూసివేశారు. లోపల ఉన్న వారిని బయటకు వెళ్లనీయ్యకుండా ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆందోళన మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు జరిగింది. ఎట్టికేలకు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్ కార్యాలయానికి చేరుకుని కార్మికులతో చర్చలు జరిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రూరల్ గౌరవ అధ్యక్షులు కిన్నెర కుమార్, జిల్లా కార్యదర్శి కే పెంచల నరసయ్య, సిఐటియు నాయకులు పి సూర్యనారాయణ, కొండా ప్రసాద్, ఆర్ శ్రీనివాసులు, సంపత్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం అశోక్, దేశ మూర్తి, సునీల్, సుజాత మ్మ, కామాక్షమ్మ,వజ్రమ్మ భాగ్యమ్మ,బాలు, కష్ణ, ఆనంద్, గౌతమ్, వెంకటయ్య,షబ్బీర్, జయ కుమార్ ఉన్నారు.

సమగ్ర ఓటరు జాబితాకు సహకరించండి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సమగ్ర ఓటర్ జాబితా తయారీకి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ కోరారు. ఓటర్ జాబితా సవరణలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయ శంకరన్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలతో ఓటర్ జాబితా సవరణపై గురువారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21 నుంచి బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారన్నారు. బూత్ స్థాయిలో ఏజెంట్లు వారికి సహకరించి నట్లయితే ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారవుతుందన్నారు .గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్ లెవెల్‌లో ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. టిడిపి ప్రతినిధులు చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ , మురళీధర్‌రెడ్డి (వైసిపి) , యర్రబోలు రాజేష్ ,శ్రీనివాస్ (బిజెపి), షేక్ ఫయాజ్ (కాంగ్రెస్) ఎం.మోహన్‌రావు (సిపిఎం), జి.సత్తార్ (ఆమ్ ఆద్మీ పార్టీ) పాల్గొన్నారు. ఒకే ఇంటికి సంబంధించిన ఓట్లు వేరు వేరు పోలింగ్ బూత్ లో ఉంటున్నాయని, ఒకే పోలింగ్ బూత్ లో ఉండే విధంగా చూడాలని ఆయా రాజకీయ పార్టీల నేతలు కోరారు.

కార్పొరేషన్ పరిధిలో... సంపూర్ణ ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ కోరారు. ఓటర్ జాబితా రూపొందించడంలో బూత్ లెవెల్ అధికారులకు సహకరించాలని కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా సవరణపై కమిషనర్ గురువారం సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహశీల్దార్ నిర్మాలనంద బాబా, డిసిపి దేవీ కుమారి, ఈ.డి.టి మాధవి ఉన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

రొట్టెల పండుగ ఏర్పాట్లపై పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 29 వ తేదీ నుంచి ఆరంభం కానున్న బారా షహీద్ దర్గా రొట్టెల పండుగను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ వికాస్ మర్మత్ తెలిపారు.రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లను బారా షహీద్ దర్గాలో కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ రానున్న భక్తులను దష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. షామియనాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, వి.ఐ.పి రిసెప్షన్, సి.సి కెమెరాలు, విద్యుత్ లైటింగ్, పారిశుద్ధ్యం, స్త్రీలకు మరుగుదొడ్లు, పార్కింగ్, మహిళలకు రక్షణ, బారికేడ్ల నిర్మాణం, పోలీసుల పర్యవేక్షణ, స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలు వంటి వివిధ అంశాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ డి.ఎస్.పి అబ్దుల్ సుబహాన్,యస్.ఈ.సంపత్ కుమార్ , డీ.సి.పి.దేవి కుమారి, ఆరోగ్య శాఖాధికారి వెంకట రమణ ఉన్నారు.

ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఉపాధ్యాయ బదిలీలు నిర్వహించి నెల దాటినా వారికి జీతాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే బదిలీ అయిన ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ ఒక ప్రకటనలో కోరారు. జీతాలు చెల్లింపుందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఖజానా అధికారిని కలిసి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, ఎస్ కే ఖాజావలి,బాలరఘయ్య,నాయకులు అనిల్ కుమార్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ధరల స్థిరీకరణపై చర్చ

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో గురువారం ధరల స్థిరీకరణ పై ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి అధ్యక్షతన సమీక్ష జరిగింది. వివిధ శాఖల అధికారులతో మాట్లాడించారు. రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించడంతోపాటు వారికున్న సందేహాలను తీర్చడానికి ఈ సమావేశం ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

పిల్లలు బడిలో ఉండాలి

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడులోని కోటిరెడ్డిగుంట గిరిజన కాలనీని ఎంఇఒ ప్రసాద్ రావు, రమణ సందర్శించారు.ఆయన బడికి వెళ్లకుండా బయట ఉండే పిల్లలను తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం గిరిజనులు కల్పిస్తున్న అవ కాశాలు అన్ని సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తును సక్రమంగా చేసుకోవాలని ఆయన తెలిపారు. సిఆర్‌పిలు ప్రసాద్ కష్ణ ధనలక్ష్మి అమూల్య ఉన్నారు.

దాతల సహకారం మరువలేనిది : ఎంఇఒ

ప్రజాశక్తి-కందుకూరు : పేద విద్యార్థుల కోసం వాసవి క్లబ్ లెజెండ్స్, వాసవి క్లబ్ వనిత ప్రతినిధులు చేస్తున్న సహకారం మరువలేనిదని ఎంఇఒ కె. సుబ్బారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జనార్ధన కాలనీ ప్రాథమిక పాఠశాలలో 102 మంది విద్యార్థులకు దాతల సహకారంతో యూనిఫాం కుట్టించి రీజియన్ ఛైర్మన్ అధికార పర్యటన సందర్భంగా గురువారం పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఒ సుబ్బారెడ్డి మాట్లాడారు.వాసవి క్లబ్ లెజెండ్స్ జిల్లా ఇన్‌చార్జ్ చీదెళ్ల సోమశేఖర్, రీజియన్ చైర్ పర్సన్ గుర్రం మంజుల కుమారి, జోన్ చైర్ పర్సన్ వెంకట సుబ్బారావు, లెజెండ్స్ ప్రెసిడెంట్ కోట వెంకటేశ్వర్లు ఉన్నారు.

వైసిపి ప్రభుత్వంలో భారీ అవినీతి : సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు : వైసిపి ప్రభుత్వ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గం అవినీతికి కేరాఫ్ గా మారిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో సోమిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. జలదంకి మండలం, బ్రాహ్మణ కాక ఒక పంచాయతీలోనే 1. 20 కోట్ల:పంట బీమా చెల్లింపుల సొమ్మును స్వాహా చేశారని దాని వెనక సూత్రధారులను పాత్రధారులు ఎవరో మంత్రి చెప్పాల న్నారు. పి ఒ టి ల్యాండ్ విషయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా బదిలీల నిషేధిత చట్టం ను తుంగలో తొక్కారని, దీనికి అధికారులు సహకరించడం సిగ్గుచేటన్నారు. 2018లో తాము 1500 మందిని అర్హులుగా గుర్తించి పట్టాలిస్తే వారికి, ప్రస్తుత రెవెన్యూ అధికారులు ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా అసైన్మెంట్ భూములను అనర్హులకు ఇచ్చే ప్రయత్నం మాను కోవాలన్నారు. సర్వేపల్లి లో జరిగే అవినీతి కుంభకోణాల చిట్టాను రాస్తు న్నామని ఏ ఒక్క అవినీతి అధికారిని వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నాయకులు రావూరి. రాధాకష్ణమనాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, పొదలకూరు,తోటపల్లి గూడూరు మండల అధ్యక్షులు తలచీరు. మస్తాన్ బాబు, సురేష్ రెడ్డి,బొద్దులూరు మల్లిఖార్జున్ నాయుడు, బోగోలు.భాస్కర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, ఆదాల సుగుణమ్మ, కృష్ణ యాదవ్, సురేష్,రాజశేఖర్ రెడ్డి, కండే సురేష్ యాదవ్ ఉన్నారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి

పలుచోట్ల 'జగనన్న సురక్ష'

పొదలకూరు : రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధమవుతున్నాడని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. మండలంలోని తాటిపర్తి గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మలమ్మ వైసిపి నాయకులు గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, పి. పోల్ రెడ్డి, కే. చిన్న బ్రహ్మయ్య ఉన్నారు.

నెల్లూరు నగర నియోజకవర్గం పరిధిలోని 9, 51 వ డివిజనుల్లో, రూరల్ నియోజ కవర్గం పరిధిలోని 21, 32, 33 వ డివిజన్లులో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. ఎంఎల్ఎ అనిల్ కుమార్ యాదవ్, కమిషనర్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : ప్రజల సంక్షేమమే జగనన్న సురక్ష కార్యక్రమ లక్ష్యమని ఎంపిడిఒ కన్నం హేమలత తెలిపారు. గురువారం మండలంలోని వరిగొండలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది .ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వివిధ రకాల ధ్రువపత్రాలు ఉ చితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. వైసిపి నాయకులు, ప్రతి నిధులు తహశీల్దార్ హమీద్, ఇఒపిఆర్డి నారాయణ రెడ్డి, ఉన్నారు.

కందుకూరు : ప్రభుత్వం ప్రజల అవసరాలను వాలంటీర్ల ద్వారా గుర్తించి ఉచితంగా 11 రకాల సర్టిఫికెట్లను అందజేయడం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని సబ్ కలెక్టర్ శోభిక అన్నారు. వలేటివారిపాలెం మండలంలోని కొండ సముద్రం సచివాల యంలో సర్పంచ్ మన్నం వెంగమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. సర్పంచ్ మన్నం వెంగమ్మ, గ్రామ సచివాలయ కోకన్వీనర్ మన్నం వెంకట రమేష్ మాట్లాడారు .జెడ్‌పిటిసి ఇంటూరి భారతి ఎంపీపీ పోనుగోటి మౌనిక తహశీల్దార్ సుందరమ్మ ఎంపిడిఒ రపిక్ అహ్మద్ ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర ఉన్నారు.



పొదలకూరులో..

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ 43వ జిల్లా సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ వైద్యకళాశాల డాక్టర్ కాలేషా ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లా డుతూ గవర్నమెంట్ కాలేజీ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించాలని హాస్టల్ విద్యార్థులకు మేస్ , కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, చి పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను రిలీజ్ చేయాలని, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మ ఒడి్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

నూతన జిల్లా కమిటీ ఎన్నిక : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా ఎం ,శ్రీహర్ష పి, శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బాలాజీ కిరణ్ సంతోష్ సహాయ కార్యదర్శిగా నరేంద్ర ,అశ్విన్, సూర్య ,జిల్లా కమిటీ సభ్యులుగా సుకుమార్, కిరణ్ , ఉదయ్, పవన్, వినయ్ , ప్రియా సుమన్ ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు

టిడిపి బలోపేతానికి కృషి : కోటంరెడ్డి

నెల్లూరు : క్షేత్ర స్థాయిలో టిడిపిని మరింత బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం రూరల్ ఎంఎల్ఎ కార్యాలయంలో 23,24 డివిజన్ల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మహిళా శక్తి కార్యక్రమంపై మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనురాధ హాజరైయ్యారు. టిడిపి జిల్లా మహిళా అధ్యక్షు రాలు పనబాక భూలక్ష్మి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య ఉన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

తోటపల్లిగూడూరు : మాదక ద్రావ్యాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సెబ్ (స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) సిఐ బాలకష్ణ హితవు చెప్పారు. గురువారం మండలంలోని చెన్నపల్లెపాలెం హైస్కూల్లో మాదక ద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. సిఐ బాలకష్ణ మాట్లాడారు. సిఐ బాలకష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన ఉపాధ్యా యులు అర్. సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

తోటపల్లిగూడూరు : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని డాక్టర్ వి. లోకేశ్వరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 'అకాడమీ' ఆఫ్ గాంధీయన్ స్టడీస్"(తిరుపతి) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ- విద్యార్థుల బాధ్యత" అనే అంశాలపై అవగాహనా కార్యక్రమం జరిగింది. సేవ్ చిల్డ్రన్ సంస్థ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో , డాక్టర్ లోకేశ్వరి, డి. అశోక్ కుమార్ పాల్గొ న్నారు.

గీత కార్మికుని కుటుంబానికి సాయం

తోటపల్లిగూడూరు : కల్లుగీస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మతి చెందిన గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయంఅందించారు. మండలంలోని కోడూరు మజారా కన్నవారి తోపు గమళ్ళపాలెం గ్రామానికి చెందిన అన్నం వెంకటేశ్వర్లు అనే గీత కార్మికుడు కల్లుగీస్తూ ప్రమాదవశాత్తు కిందపడి మృతిచెందాడు. సమాచారం అందుకున్న నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రా మికుల సంఘం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్ పర్య వేక్షణలో, జిల్లా అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్ గురువారం బాధిత గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేలు సాయం చేశారు. ఉప్పాల రామకష్ణ గౌడ్, తాతా సుబ్బారావు గౌడ్, తాత పెంచలయ్య గౌడ్, మల్లిశెట్టి చిన్నబ్బాయి గౌడ్, సొసైటీ ప్రెసిడెంట్ కాల్తిరెడ్డి సీతారామయ్య గౌడ్ ఉన్నారు.

'యువగళం' పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న సందర్భంగా లోకేష్ బాబును నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే కలిసి సంఘీ భావం తెలిపారు.మోషే మాట్లాడుతూ లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాద యాత్ర విజయవంతంగా జరుగుతుందని, రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు లోకేష్ బాబు ద్వారా పరిష్కారం అవుతాయనే నమ్మకం ప్రజలకు కలుగుతుందని మోషే తెలిపారు.

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి:రెండు రోజులపాటు జరుగుతున్న వీఆర్ఏల దీక్షకు సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కె.అజయ్ కుమార్‌లు సంఘీభావం తెలిపారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఏ లు చేపట్టిన మొదటిరోజు దీక్షకు వారు మద్దతు తెలిపి మాట్లాడుతూ విఆర్ఏలు లేకపోతే రెవెన్యూ వ్యవస్థ లేదన్న జగన్ మాట తప్పం.. మడమ తిప్పం అన్న వీఆర్ఏల దీక్షకు తానుగా వచ్చి ఇచ్చిన హామీని నాలుగు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వివిధ దశలవారీగా తన ఆత్మ సభ్యుల రామకృష్ణ కలెక్టర్లు, ఎంఎల్ఏలు, అధికారుల నాయకులతో తెలిపినా పట్టించుకోలేదన్నారు. కనీసం ఒక శాసన సభలోనైనా చర్చించకపోవడం మరింత బాధాకరమన్నారు. వారిని దశలో పెట్టుకొని దశల వారి దీక్షలు చేపడుతున్నామన్నారు. కులం, మతం, వర్గం లేకుండా నిరంతరం శ్రమించే విఆర్ఎలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించలేదన్నారు. అందుకు ప్రతి మండలంలో కమిటీ సమావేశాలు జరిపి కార్యాచరణ అమలుకు సన్నద్ధం చేసి శుక్రవారం రెండవ రోజు దీక్షను కొనసాగిస్తున్నారు. ఆగస్టు 7, 8 తేదీలలో కలెక్టర్ కార్యాలయం వద్ద రెండు రోజులపాటు దీక్షలు ఆగస్టు 25న జగనన్నకు చెబుదాం పేరుతో చలో విజయవాడ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం నాగేశ్వర రావు, ఉబ్బ తిరుపతయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఫర్జీన్ బాషా, రైతు నాయకులు కాకు వెంకయ్య, మండల విఆర్ఎలు ఆర్ దుర్గయ్య, బి.చిన్నక్క, బి.రోశయ్య, పిచ్చయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టివివి ప్రసాద్

చెత్త కుండీలు వితరణ

ప్రజాశక్తి-ఉదయగిరి:గ్రామపంచాయతీకి రోజ్ దార్ చారిటబుల్ ట్రస్ట్ తడి, పొడి చెత్త ప్లాస్టిక్ కుండీలను గురువారం పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ పాలకులు, అధికారులు చెత్త రోజ్ దార్ టీడీ, గడ్డే కరి టీడీ, ప్రభుత్వ ఉపప్రతి వడ్డే నిల్వ ఉంచి ఆ వార్డు సభ్యులకు అందించారు. అదేవిధంగా తడి,పొడి చెత్తను వేసేందుకు పెద్ద డ్రమ్ములను సైతం అందించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతపై ట్రస్ట్ సభ్యులు ముందుకు రావడం మంచిదన్నారు. పట్టణ అభివృద్ధి కోసం మరికొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్, పంచాయతీ సిబ్బంది రంగనాయకులు, బాబు, గురవయ్య, సచివాలయ సిబ్బంది నరసింహ, సద్దాం షఫీ పాల్గొన్నారు.

సెమిస్టర్ పుస్తకాలు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి:రెండవ సెమిస్టర్ నోట్ బుక్, ఎస్‌టి పుస్తకాలు ప్రభుత్వ వాహనంలో ప్రతి పాఠశాలకు సరఫరా చేయాలని ఎంఇఒ మస్తాన్‌వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండియు వాహనాల ద్వారా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రతి పాఠశాలకు పుస్తకాలు అందే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఒకవేళ పుస్తకాలు తక్కువ వచ్చినా, లేదా ఇంతకుముందు పంపిణీ చేసిన మొదటి సెమిస్టర్ పుస్తకాలు వచ్చిన నేరుగా ఎంఇఒ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం రూపొందించిన అసైన్ రోల్ ప్రకారం రెండవ సెమిస్టర్ పుస్తకాలు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఎండియు వాహనాల ద్వారా సరఫరా చేసిన పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల సిఆర్‌పిలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

‘ఉపాధి’ పనుల పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని ఖాన్ సాహెబ్ పేటలో జరుగుతున్న చెక్ డ్యాంలోఉపాధి హామీ పనులను డ్వామా పీడీ డి. వెంకటరావు గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధి హామీ కూలీల పని దినాలు, వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీలు రూ.272లు వేతనం పొందేలా రోజువారి కొలతలు ప్రకారం పనిచేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు 100రోజులు పని అందేలా ప్రణాళికలు సిద్ధంగా చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీ ఆవాసాలలో ఉపాధి పనులు ముమ్మరంగా చేపట్టాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలో ఉపాధి కూలీలు 3200 మంది ఉన్నారని పనికి వెళ్లే కూలీల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ఎంపీడీఓ మస్తాన్ ఖాన్, ఏపీఓ సునీల్ కుమార్, రవీంద్రలు ఉన్నారు.

గిరిజన యువకుడిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-కావలి: రెండు రోజుల క్రితం ఒంగోలులోని ప్రకాశం నగర్లో ఓ గిరిజన యువకుడు మోటు నవీన్‌పై కొందరు క్రిమినల్స్ దూరంగా తీసుకొని వెళ్లి, చిత్రహింసలు పెట్టి ,అతనిపై మూత్రం పోసి అసభ్యకరంగా ప్రవర్తించి, చిత్రహింసలకు గురిచేసి, దానిని వీడియో తీసి పబ్లిక్ లో పెట్టడం ఘోరమైన సంఘటని దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. అటువంటివారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గురువారం కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ దళిత గిరిజనులను హత్య చేసిన వారిని ఊరేగించి వారిని హీరోలుగా చూపించడం మరి ఘోరమైన చర్య! అని పేర్కొన్నారు. అందువలనే రోజు రోజుకు అత్యాచారాలు ఎక్కువైపోతున్నాయని తెలియజేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముక్కు మోహన్‌నావు, చౌటూరి వెంకటరత్నం, జరుగుమల్లి విజయరత్నం, పి.అశోక్, వేణు, బొంగులూరి శ్రీనివాసులు, జెడ్డా వాసు, పాల్గొన్నారు.

బలహీన వర్గాలు పొందే న్యాయంపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద

ప్రజాశక్తి-కావలి: వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా ఉన్న బలహీనవర్గాలు న్యాయస్థానాలలో పొందే న్యాయంపై రాజ్యసభలో బీద మస్తాన్ రావు కింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కోరారు.(ఎ)ఖరీదైన, సంక్లిష్టతతో ఉన్న న్యాయ వ్యవస్థలు, సమాజంలోని ఇతర వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా ఉన్న బలహీన వర్గాలు న్యాయం పొందలేక పోతున్నాయనేది మంత్రివర్యులకు తెలుసా.? (బి)దాని వివరాలు, దానికి ప్రభుత్వ ప్రతిస్పందన. (సి) పైన పేర్కొన్న తరగతులతో సహా సమాజంలోని వివిధ వార్గాల వారికి న్యాయ ప్రక్రియను త్వరగా అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు తెలియ చేయగలరని న్యాయ శాఖ మంత్రిని కోరారు. అందుకు కేంద్ర న్యాయ శాఖ మాత్యులు అర్జున్ రామ్ మెగ్వాల్ మాట్లాడుతూ సమాజంలోని ఇతర వెనుకబడిన తరగతులు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి న్యాయం చేకూర్చడంలో ఆలస్యమవు తున్నదని తెలిపారు.షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులు, ఇతర ఆర్థికంగా సమాజంలోని బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం, 1987 ప్రకారం ఏర్పడిన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీద్వారా పేదలతో సహా సమాజంలోని బలహీన వర్గాలకు సమర్థ న్యాయ సేవలు ఉచితంగా అందించడానికి లోక్ అదాలత్ ద్వారా న్యాయాన్ని పొందేదుకు సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.


మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు బీద

దళితుల ఆందోళన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: బహుజన్ సమాజ్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గంలో చేజర్ల పోలీస్ స్టేషన్ ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బి.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షులు నందా ఓబులేసు విలేకరులతో మాట్లాడుతూ చేజర్ల మండలం, ఆదురుపల్లి గ్రామంలో దళిత మహిళ సంతోషమ్మకు 2010 లో ప్రభుత్వం ఇళ్ల స్థలాన్ని మంజూరు చేసింది. అక్కడ ఒక రేకుల ఇల్లు నిర్మించుకుని కాపురం ఉంటూ ఉండేది. ఇటీవల భర్త చనిపోవడంతో ఆమె తల్లిదండ్రుల ఇంటికి పోయి వచ్చే క్రమంలో చేజర్ల మండలంలో వైసీపీ నాయకులు 18 అంకణాల స్థలాన్ని దౌర్జన్యంగా మా ఇంటి మీద ఆమె ఊరిలో లేని సమయంలో ఆ ఇంటిని దౌర్జన్యంగా కూల్చివేయడం జరిగింది. కూల్చివేసిన విషయం ఆమెకు తెలియడంతో వారిని అడగడంతో నీకు ఎక్కడుందని మహిళ అని కూడా చూడకుండా దూషించారన్నారు. ఆమె ప్రశ్నించినందుకు ఆమెపై దౌర్జన్యం చేశారన్నారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మూడు రోజులైనా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో నందా ఓబులేసు, వెంకటేశ్వర్లు,కష్ణ,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కావలిలో

ప్రజాశక్తి-కావలి:సిఐటియు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయియాస్ ఫెడరేషన్ (సిఐటియు) పారిశుధ్య కార్మికులు కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద మహిళా కార్మికులు దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ గతంలో కార్మికులకు ఇచ్చిన పర్మినెంట్ హామీని ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. నాలుగు సంవత్సరాలు పరిపాలన పూర్తిచేసుకున్నప్పటికీ ఇచ్చిన పర్మినెంట్ హామీని ముఖ్యమంత్రి నిలుపుకోలేదని, కనీస వేతనాలు అమలు చేయలేదన్నారు. నాలుగు ఐదు సంవత్సరాల నుండి డైలీ కార్మికులుగా పనులుచేస్తున్న కార్మికులను అవుట్ సోర్సింగ్‌లో చేర్చలేదన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన పనిముట్లు, వస్తువులు ఇవ్వటంలేదన్నారు. కార్మికుల సమస్య లను పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.మున్సిపల్ కార్మికులపై పని భారాన్ని విపరీతంగా పెంచిందన్నారు. ఇలా పని భారాన్ని పెంచడం ప్రభుత్వానికి ఇది ఎంతవరకు న్యాయమన్నారు. అంతేకాకుండా క్లాప్ డ్రైవర్లుగా చేస్తున్న వారికి తక్కువజీతాలు ఇస్తున్నారని, వారికి రూ.18500 వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డైలీకార్మికులకు ఇవ్వాల్సిన మూడు నెలల జీతం వెంటనే ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. వారి సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరిం చాలని, పరిష్కరిం చేంతవరకు, దశల వారిపోరాటాలను కొనసాగి స్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై కష్ణమోహన్, జి మధుసూదన్ రావు, యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిరదల మహేష్, ఒంగోలు రమేష్, మహిళా నాయకులు పల్లిపాటి అనిత, అప్పాడి జ్యోతి, దేవరపల్లి పార్వతమ్మ, చేవూరి సునీత, లక్ష్మీకాంతమ్మ తోపాటు తదితర కార్మికులు పాల్గొన్నారు.



ఆత్మకూరు అర్బన్‌లో

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రెండు రోజుల రిలే దీక్షలలో భాగంగా గురువారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆత్మకూరు మండల సెక్రటరీ కొండమూరి హజరత్తయ్య ఆధ్వర్యంలో కార్మికులు రెండు గంటల పాటు ధర్నా నిర్వహిం చారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి తమ హామీని నిలబెట్టుకోవాలని, క్లాప్ డ్రైవర్లకు రూ.18,500 వేతనం అందజేయాలన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు ఆత్మకూరు మండల ఉపాధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రూబిన్, జి.నాగేంద్ర, సహాయ కార్యదర్శి సయ్యద్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడు ఎన్ భాస్కర్ తదితరులున్నారు.

‘జగనన్న సురక్ష’తో సమస్యలు పరిష్కారం


ఆత్మకూరులో 15.16.18 వార్డుల్లో


ఆత్మకూరులో


కావలి రూరల్‌లో


కావలిలో


మర్రిపాడులో


ఉదయగిరిలో


వరికుంటపాడులో


విడవలూరులో

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని విరువూరులో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం ఉప సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అదికారులు అన్నారు.ఈ సందర్భంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు అధికారులు నాయకులు కలిపి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. డిప్యూటీ తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున, ఎంపీడీఓ విజయభాస్కర రావు, పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, సింగిల్ విండో డైరెక్టర్ నాగిరెడ్డి, సర్పంచులు కాలే రమణమ్మ, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, మూలే వీరారెడ్డి తో పాటు పంచాయతీ కార్యదర్శి సయ్యద్ ఇతియాస్ బేగం , సచివాలయ సిబ్బంది, విరువూరు, కష్ణంరాజు పల్లి, నార్త్ కొండయ్యపాలెం, పంచాయతీలకు చెందిన నాయకులు, పలువురు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: ప్రజా సంక్షేమం కోసమే “జగన్నన్న సురక్ష” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి పట్టణ వై.సి.పి.అధ్యక్షులు కేతిరెడ్డి శివకు మార్ రెడ్డి అన్నారు. కావలి పట్టణంలోని 12వ వార్డు వైసీపీ ఇన్‌ఛార్జి చేవూరు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జగన్నన్న సురక్ష కార్యక్రమంలో కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సంక్షేమ, అభివద్ధి పథకాలను అమలు చేయడం లోఅహర్నిశలు కషి చేస్తున్నా రన్నారు. కార్యక్రమంలో చేవూరు కిరణ్, కుమార్, మున్సిపల్ కమిషనర్, కామయ్య, అనురాధ,పేరం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు :సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని డీసీఎంఎస్ చైర్మన్ వీధి చలపతిరావు స్పష్టం చేశారు. మండలంలోని కొత్త వంగల్లు లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. **ఉదయగిరి**:ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష రాష్ట్ర పేద ప్రజలకు ఓవరం లాటిందని జెడ్‌పిటిసి మోడీ రామాంజ నేయులు పేర్కొన్నారు. గురువారం కొండాయపాలెం పంచాయతీ లోనీ గానుగ పెంటపల్లి సచివాలయంలో ఎంపీడీఓ మల్లికార్జున అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యులు మోడీ రామా ంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ తోట శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ శ్యామ్, సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మి, ఎపిఒ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి, గానుగపెంట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్:రాజకీయాలకతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ అందరికీ అందించే విధంగా కషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మహిమలూరు గ్రామం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, వైసిపి రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మాట్లా డారు..కార్యక్రమంలో ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దార్ లక్ష్మీ నరసింహ, సర్పంచ్ చంద్రశేఖర్, అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్లు పాల్గొన్నారు.

15.16.18 వార్డుల్లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలందరికి అవసరమైన 11 రకాల ధవీకరణ పత్రాలను ఉచితంగా అందచేసేందుకు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 15, 16, 18 వార్డులకు సంబంధించిన సచివాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ బల్లి .నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందుకునేందుకు సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. ప్రతి ఒక్కరూ సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలన్నారు.కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్ కరుణకుమార్, జెసీయస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, పట్టణ వైసిపి కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విడవలూరు:మండలంలోని ఊటుకూరు గ్రామ సచివాలయం1 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం ఎంపీడీఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సచివాలయ కన్వీనర్ కోటంరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఒక పండుగలా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి, వేణుంబాకం భవానమ్మ, బెజవాడ వంశీ కష్ణారెడ్డి పాల్గొన్నారు.

కావలిరూరల్ :రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అందించడమే జగనన్న -సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కొత్తపల్లి సర్పంచ్ చిమ్మిలి శ్రీహరి నాయుడు పేర్కొన్నారు. గురువారం కొత్తపల్లి సచివాలయంలో కొత్తపల్లి, రాజావారి చింతలపాలెం గ్రామాలకు జగనన్న -సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ మాధవరెడ్డి, ఎంపిడిఓ కష్ణమోహన్, పాల్గొని పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీహరి నాయుడు మాట్లాడుతూ కార్యక్రమంలో సచివాలయల కన్వీనర్ శ్రీనివాసులు, ం సెక్రటరీ గీత, ఏఓ లలిత, పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంఎల్ఎ మేకపాటి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఆత్మకూరు నియోజకవర్గంలో పలు సమస్యల పరిష్కారానికి, అభివద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరుకు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని కోనసముద్రం చెరువుకు సోమశిల జలాశయం ఉత్తరకాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు శాశ్వత ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకొలను చెరువుకు సంబంధించి మరమ్మతు పనులకు నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆత్మకూరు చెరువుకు నీటి విడుదలను కొనసాగించాలని కోరారు.అదే విధంగా ఏఎస్ పేట మండలం, అనుమసముద్రం గ్రామ రైతుల కోరిక మేరకు సోమశిల ఉత్తరకాలువ ద్వారా 0.2 టిఎంసిల నీటిని విడుదల చేయాలని, దీని ద్వారా వరి పంట సాగు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని కోరారు. కొమ్మలేరు వాగు వెడల్పు, అభివద్ధి పనుల కోసం భూ సేకరణ పనులు చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు.అదే విధంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఇరిగేషన్ కు సంబంధించిన స్థలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ నూతన భవనాల నిర్మాణం కోసం అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ దష్టికి తీసుకొచ్చారు.నియోజకవర్గంలో పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.


వినతి పత్రం సమర్పిస్తున్న ఎంఎల్ఎ

కాకర్ల సేవలు మరువరానివి

ప్రజాశక్తి-కలిగిరి :మండలంలోని కష్ణారెడ్డిపాలెం పంచాయతీ చంద్రారెడ్డిపాలెం స్కూల్ ప్రాంగణంలో అనారోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు.118 మంది గ్రామస్తులు డాక్టర్ని వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించారు. కార్యక్రమంలో కాకర్ల సురేష వెంట బాసం నరసింహనాయుడు, చీమల తాతయ్య, వై. రమణారెడ్డి, డబ్బుగుంట బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.



శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కలిగిరి :కలిగిరి టీడీపీ కార్యాలయంలో గురువారం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలకు, వార్డు అధ్యక్షులకు ఐటిడిపి, ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయ రామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు వికాస్ హరి కష్ణ, నియోజకవర్గ స్థాయి నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుఈ సందర్భంగా కంభం విజయ రామిరెడ్డి మాట్లాడారు.క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ

ప్రజాశక్తి-జలదంకి:స్వర్ణ భారతి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పై శిక్షణ ఇస్తున్నట్లు సహాయ సంచారకులు పి.మునిశేఖర్ తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నిరుద్యోగులను చైతన్య వంతులను చేసి వారికి తగిన శిక్షణ, స్వయం ఉపాధికి తగిన సహాయ సహకారాలను ఇస్తామన్నారు. చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడమే కాక వారి వ్యాపార అభివద్ధికి తోడ్పాటు ఇస్తామన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముట్టడి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు పట్టణంలో పాముల (బీసీ ఎ) కులానికి ఎస్‌టి కుల దవీకరణ పత్రం ఎలా ఇస్తారంటూ గురువారం ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఎరుకుల (ఎస్‌టి) కులస్తులు ముట్టడించారు. తహశీల్దార్ కార్యాలయానికి ఎరుకుల ఎస్‌టి కులస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు జగనన్న సురక్ష కార్యక్రమంలో పాముల వాళ్లకు ఎరుకల కులస్తులుగా మార్చి ధ్రువీకరణ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. బాధితుల ప్రశ్నలకు తహశీల్దార్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. పరిస్థితి ఉదతంగా మారడంతో తహశీల్దార్ లక్ష్మీనరసింహ ఆత్మకూరు ఎస్‌ఐకి సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ వచ్చి వినతి పత్రం అందజేయాలని చెప్పారు. వెంటనే వినతి పత్రం సమర్పించారు.

అర్హులైన వారికి ఓటుహక్కు కల్పించాలి

ప్రజాశక్తి జలదంకి: 18 ఏళ్లు పూర్తయి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బిఎల్‌ఒల పైన ఉందని తహశీల్దార్ సిహెచ్ పద్మావతి పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బిఎల్‌ఒ ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓట్లు చేర్పులు, మార్పులు పై బి ఎల్‌ఒ లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించాలని తెలిపారు.

రాజకీయ పార్టీలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి :అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ఆయన మాట్లాడుతూ బూత్ కన్వీనర్లు పోలింగ్ నియమ నిబంధనలను ఉల్లంఘించరాదన్నారు. తప్పులు లేకుండా ఓటర్ల చేర్పులు మార్పులు సరి చూసుకోవాలన్నారు. మరణించిన వారి పేర్లను ఓటర్లు జాబితా నుండి తొలగించాలన్నారు. ఒకే పేరుపై రెండు ఓట్లు ఉంటే అవి తొలగించే విధంగా కషి చేయాలన్నారు. ఒకే కుటుంబంకు సంబంధించిన ఓటర్లందరూ ఒకే బూత్‌లు ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ఓటర్ల నమోదులో బిఎల్‌ఒలకు అన్ని పార్టీ నాయకులు సహకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్ వి.జగదీష్ బాబు, పాల్గొన్నారు.

THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
DCP NO. 283 of 2021
M/s. Kapil Chits (Kosta) Pvt. Ltd., ...Disputant
V/S
Mr. Chintha. Narendra & Others ...Opponents
Notice
OPP 1) Mr. Chintha. Narendra S/o. Seshaiah, Aged about 30 Years, Occ: Salesman, A.C Nagar, Nellore. R/o Venkannapalem, Thotapalli Gudur SPSR Nellore Dist. 524002.
OPP 2) Mr.Chinta. Seshaiah S/o. Subbaiah, Aged about 56 Years, Occ: RTC Driver, Nellore-2 Depo, Nellore. R/o Venkannapalem, Thotapalli Gudur SPSR Nellore Dist.524002.
OPP 3) Mr. Bathala. Chandra Sekhar S/o. Venkata Subbaih, Aged about 42 years, Occ: Techinacl Assistant, (DWMA), Venkatachalm, R/o Allipuram, Allipuram Rural SPSR Nellore Dist.
పై నెంబరున **Disputant** మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి. నెం.**283** ఆఫ్ **2021** నోటీసు నిమిత్తము తేది **01-08-2023** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గంIIలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలపిన డి.ఆర్. ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున, తీర్మానించడమైనది.
(By order of the Honorable Deputy Registrar)
వాయిదా తేది:**01-08-2023**
Advocate for the disputant
Advocate,
Nellore.

రక్తదానం గొప్పది

ప్రజాశక్తి-కావలి: బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక రైల్వే రోడ్‌లోని ఆ బ్యాంకు ప్రధాన శాఖ ఆవరణలో రక్త దాన శిబిరం నిర్వహించారు. రోటరీక్లబ్, ఆఫ్, కావలి అధ్యక్షుడు చెన్నంశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో 40 మంది సిబ్బంది, వినియోగదారులు, రోటరీ క్లబ్ సభ్యులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ మేనేజర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ తిరుమల ప్రసాద్, రోటరీ క్లబ్ కార్యదర్శి మోహన్ రెడ్డి, సభ్యులు వెంకటసుబ్బయ్య, గోపీక్రిష్ణ, నల్లూరి రవికుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధులు కె.హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
DCP NO. 139 of 2021
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant**
V/s
Mrs. Medabalimi Malini Devi & Others **...Opponents**
Notice
OPP 1. Mrs. Medabalimi Malini Devi W/o. Ramesh Babu, Aged about 48 years, Oce : Women Head Constable, Vinjamuru P.S, R/o, Fish Market Opposite Tummalapenta Road, Kavali S.P.S.R Nellore
OPP 2. Mr. Kottu Ramesh Babu S/o. Anandam, Aged about 49 Years, Occ:Head Constable, AllurP.S, R/o.D.no: 10-16-14B/1, Mittapalem, Near Joshi Hospital, Kavali, S.P.S.R Nellore Dist
OPP 3. Mr. Ramagiri Satyanarayana Babu S/o.Ranga Rao, Agd about 53 Years, Occ:Head Constable, Kavli, II Town, S.PS.R Nellore Dist, R/o. Block Room No:7, Police Quarters, Vengala Rao Nagar, Kavali, S.PS.R. Nellore Dist.
OPP 4. Mr. Maruboina Sinivasulu Reddy S/o.Benka Reddy, Aged about 46 Years Occ: Police Constable , Sulurupet,S.PS.R Nellore Dist, R/o.D,.no: 1-19-21, Gowda Colony, Rajiv Nagar, Kavli,S.PS.R Nellore Dist.
పై నెంబరున **Disputant** మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి. నెం.**139** ఆఫ్ **2021** నోటీసు నిమిత్తము తేది **01-08-2023** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గంIIలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలపిన డి.ఆర్. ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున, తీర్మానించడమైనది.
(By order of the Honorable Deputy Registrar)
వాయిదా తేది:**01-08-2023**
Advocate for the disputant
Advocate,
Nellore.

THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
DCP NO. 237 of 2021
M/s. Kapil Chits (Kosta) Pvt. Ltd., ...Dispurant
V/S
Mr. Marupuru. Yamini Pradeep & Others ...Opponents
Notice
OPP 1) Mr. Marupuru.Yamini Pradeep S/o.Ratnam, Aged about 42 Years, Occ:MD RKT Fuel Station, Nellore. D-No:5/1/213, Stonhousepet, U.S Peta Nellore, S.P.S.R Nellore Dist
OPP 5) Mrs. Meduru. Chandra Rekha W/o.Muni Raja Chari, Aged about 42 yeras, Occ:Accounts Office Nellore-1 Branch. D.No: Kapil Chits Kosta Pvt Ltd, 26-15-27, 3rd floore, Upstairs of Andhra Bank, Sridhar Krishna Towers, Annamayya Circle, Mini Bypass, Nellore, S.P.S.R. Nellore Dist
OPP 6) Mr. Basani.Anil S/o. Venkatesham, Aged about 31 years, Occ: Branch Manager nellore-1 Branch. D No: Kapil Chits Kosta Pvt Ltd, 26-15-27, 3rd Floore, Upstairs of Andhra Bank, Sridhar Krishna Towers, Annamayya Circle, Mini Bypass,Nellore Dist
పై నెంబరున **Disputant** మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి. నెం.**237** ఆఫ్ **2021** నోటీసు నిమిత్తము తేది **01-08-2023** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గంIIలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలపిన డి.ఆర్. ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున, తీర్మానించడమైనది.
(By order of the Honorable Deputy Registrar)
వాయిదా తేది:**01-08-2023**
Advocate for the disputant
Advocate,
Nellore.

THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
DCP NO. 201 of 2021
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant**
V/s
Mrs. Viradasari. Divya & Others **...Opponents**
Notice
OPP 1. Mrs. Viradasari.Divya W/o.Ravi Aged about 35 Years, Occ:House Wife D.No:24-2-325,Yarrakatta, Takkemitta, Nellore,S.P.S.R. Nellore Dist.
OPP 2. Mr. Mandalapu. Srinivasulu S/o. Polaiah, Aged about 44 years, Occ:Pvt Business, R.No: 8th Street, Kothuru Bit-1, Santhi nagar, Nellore,S.P.S.R. Nellore Dist.
OPP 3. Mr. Elusuri. Babu Rao S/o. Aseervadam, Aged about 51 years, Occ:Head Conistable, R/o:9-371 Plat Javahar Babu Bulding, Kapadi Palem, Nellore, S.P.S.R. Nellore Dist.
OPP 4. Mr. Volati Dinesh S/o. Ramabrammam, Aged about 34 Years, Occ:Pvt Business, D.No: 22/02/58 Kummarivari Veedhi, Nellore, S.P.S.R.Nellore Dist.
పై నెంబరున **Disputant** మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి. నెం.**201** ఆఫ్ **2021** నోటీసు నిమిత్తము తేది **01-08-2023** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గంIIలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలపిన డి.ఆర్. ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున, తీర్మానించడమైనది.
(By order of the Honorable Deputy Registrar)
వాయిదా తేది:**01-08-2023**
Advocate for the disputant
Advocate,
Nellore.

THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
DCP NO. 126 of 2021
M/s. Kapil Chits (Kosta) Pvt.Ltd., **...Disputant**
V/s
Mrs. Gadhamsetti.Kalyani & Others **...Opponents**
Notice
OPP 1. Mrs. Gadhamsetti .Kalyani W/o.Maruthi Babu,Aged about 45 years, Occ:Business D.No:1-3-2, Sivalayam Street, Old Twon, Kavali, SPSR. Nellore. Dist.
OPP 2. Mr. Gadhamsetti . Maruthi Babu S/o. Srinivasulu, Aged about 49 years, Occ:Business D.no:1-3-2, Sivalayam Street, Old Town, Kavali, SPSR. Nellore. Dist.
OPP 3. Mr. Nerella. Venkata Siva Prasad Rao S/o.Venkata masthanaih, Aged about 54 Years, Occ:Business R/o.D.no. 10-15-6, Trunk Road, Kavali, S.P.S.R. Nellore Dist
OPP 4. Mr. Nerella. Chinna Masthan Babu S/o.Siva Ramaiah,Aged about 48 Years, Occ: Business R/o.D.No: 11-27-18, Ramurthipeta, Kavali,SPSR Nellore Dist
పై నెంబరున **Disputant** మీ మీద చిట్ బాకీ మొత్తము రాబట్టుకొనుటకు పైన తెలిపిన డి.ఆర్. ఆఫీస్ మీకు డి.సి.పి. నెం.**126** ఆఫ్ **2021** నోటీసు నిమిత్తము తేది **01-08-2023** వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **11:00** గంIIలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పైన తెలపిన డి.ఆర్. ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున, తీర్మానించడమైనది.
(By order of the Honorable Deputy Registrar)
వాయిదా తేది:**01-08-2023**
Advocate for the disputant
Advocate,
Nellore.